నవభూమి
హైదరాబాద్
02 మే,2025 శుక్రవారం|పేజీలు:10
www.epaper.navabhoomi.in

# దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ విజన్ అమలవుతుంది

- రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో దేశ వ్యాప్తంగా కులగణన అవసరం ఉందని స్పష్టం చేశారు
- తెలంగాణ రాష్ట్రం ముందడుగు వేసి కులగణన చేపట్టి దేశానికి దిక్సూచి అయింది
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి, మే 01, (నవభూమి ప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలిపారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయనతో పాటు ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, అధికార ప్రతినిధి లింగం యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీ రంగం మాట్లాడుతూ 1931లో బ్రిటిష్ కాలంలో చివరిసారిగా జాతీయస్థాయిలో కులగణన జరిగిందని, ఇప్పుడు మళ్లీ కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తెలంగాణ ప్రభుత్వ విజయమేనని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో దేశ వ్యాప్తంగా కులగణన అవసరం ఉందని స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ముందడుగు వేసి కులగణన చేపట్టి దేశానికి దిక్సూచి అయిందని తెలిపారు. రాహుల్ గాంధీ డిమాండ్‌కు తలొగ్గి కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా, 90 శాతం వరకు ఉన్న పేద వర్గాలకు వనరులలో, సంపదలో వాటా కల్పించే దిశగా న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. కులగణన పారదర్శకంగా, రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో




చట్టం చేసి కేంద్రానికి పంపిందని, తక్షణమే ఆమోదించాలని కోరారు. కేంద్రం కూడా దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 50శాతం రిజర్వేషన్ పరిమితిని అధిగమించే సమయం వచ్చిందని, కులగణన ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు న్యాయమైన వాటా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని అమలు చేయాలని, కులగణనను ఎవరి స్వంత గుప్పిట్లో పెట్టకుండా జనాభా ప్రాతిపదికన సంపద పంచాలని సూచించారు. బీసీ కులగణన సాధ్యపడదని కొందరు ఎగతాళి చేశారు కానీ ఇప్పుడు అదే దేశానికి ఆదర్శంగా మారుతోందని తెలిపారు. మేడే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికుల కోసం ముసాయిదా తయారు చేస్తోందని, దీని ద్వారా రాష్ట్రంలోని 40 వేల మంది కార్మికులకు న్యాయం జరిగే అవకాశముందని పేర్కొన్నారు

# మమ్మల్ని ఆదర్శంగా తీసుకోండి కేంద్రానికి రేవంత్ సూచన

**హైదరాబాద్, మే 1:** దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేస్తామంటూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కులగణన నిర్ణయం విషయంలో రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని.. రాహుల్ పాదయాత్రలో కుల గణనపై చర్చ చేశారన్నారు. కుల గణన చేయాల్సిందేనని రాహుల్ తేల్చి చెప్పారని తెలిపారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు. కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. తూతూ మంత్రంగా కుల గణన చేస్తే దానితో ఎలాంటి ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. కుల గణన దేశాన్ని జిరాక్స్ తీసినట్టు అవుతుందన్నారు. జిరాక్స్ తీస్తే రోగం ఏంటి? ఏ మందు



వేయాలి అని తెలుస్తుందని తెలిపారు.

తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు చెప్పారు. మంత్రుల కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. తెలంగాణ మోడల్ దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు.

# చెరువులను రక్షించడం సామాజిక బాధ్యత

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- హైడ్రా అధికారులతో కలిసి చెరువుల పరిశీలన





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి మే 1:** చెరువులను సుందరంగా తీర్చిదిద్దడం వల్ల జీవ వైవిద్యం పెంపొందుతుందని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. హైడ్రా ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువుల పునర్జీవనంలో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని తమ్మిడి కుంట సుందరీకరణ, పునరుద్ధరణ పనులను హైడ్రా అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ సంస్థ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా చేపట్టిన మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు సుందరీకరణ పనులను హైడ్రాధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని, జీవ వైవిధ్యం పెరుగుతుందని తెలిపారు. చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేవారు కనబడే దేవుళ్ళతో సమానమని తెలియచేశారు. చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు కట్టను పటిష్టపరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ, అలుగు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ వంటి పనులు చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైడ్రా డీఈలు నాగరాజు, మోహన్, హైడ్రా టెక్నికల్ కన్సల్టెన్సీ యూనిస్, సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,మోహన్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు

# సీఎంవోలో అధికారుల శాఖల మార్పు

**హైదరాబాద్ -నవభూమిబ్యూరో:** ముఖ్యమంత్రి కార్యాల యం (సీఎంవో)లో పని చేస్తున్న అధికారుల శాఖల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఇటీవల సీఎంవో నుంచి ముగ్గురు అధికారులు బదిలీ కావడం, కొత్తగా సీఎం ముఖ్య కార్యదర్శిగా రిటైర్డ్ ఐఏఎస్ శ్రీనివాసరాజు నియమితులవడంతో ఆయా శాఖలను సర్దుబాటు చేశారు. సీఎం ముఖ్య కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ శేషాద్రికి ఇప్పటికే ఉన్న శాఖలతోపాటు వ్యవసాయం, పౌరసరఫరాలను అదనంగా అప్పగించారు. ఇప్పటిదాకా విద్య(పాఠశాల, ఉన్నత, సాంకేతిక విద్య)తో పాటు మరికొన్ని శాఖల బాధ్యతలను మాణిక్‌రాజ్ పర్యవేక్షిస్తుండగా.. విద్యా శాఖ నుంచి ఆయన్ను తప్పించారు. శ్రీనివాసరాజుకు ఆ శాఖతోపాటు ఆర్ అండ్ బీ, అటవీ, ఎస్సీ-ఎస్టీ-బీసీ-మైనారిటీ సంక్షేమం, హౌసింగ్ వంటి కీలక శాఖలను అప్పగించారు. సీఎం ఓఎస్డీగా ఉన్న వేముల శ్రీనివాసులుకు మహిళాశిశు సంక్షేమం సహా ప్రజావాణి, సీఎంఆర్ఎఫ్ బాధ్యతలు అప్పజెప్పారు.



**వి.శేషాద్రి, సీఎం ముఖ్య కార్యదర్శి:** సాధారణ పరిపాలన, శాంతి భద్రతలు, హోం, రెవెన్యూ, న్యాయ, ఆర్థిక, పౌరసరఫరాలు, వ్యవసాయం, శాసనసభ వ్యవహారాల శాఖలు, ప్రణాళిక విభాగం, ఓవరాల్ ఇన్‌చార్జి ఆఫ్ సీఎంవో

**శ్రీనివాసరాజు, సీఎం ముఖ్య కార్యదర్శి:** విద్య, ఆర్‌అండ్ బీ, రవాణా, హౌసింగ్, అటవీ, పర్యావరణం, బీసీ-ఎస్సీ-ఎస్టీ-మైనారిటీల సంక్షేమం, దేవాదాయ శాఖలు

**కె.మాణిక్‌రాజ్, సీఎం కార్యదర్శి:** మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ(కమర్షియల్ ట్యాక్స్, ఎక్సైజ్), మైన్స్, వైద్యం, విపత్తుల నిర్వహణ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి

**బి.అజిత్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి:** పరిశ్రమలు, విద్యుత్తు, ఐటీ, స్పోర్ట్స్, కార్మిక, యువజన వ్యవహారాల శాఖలు, సీఎం భద్రత, అపాయింట్‌మెంట్లు, సీఎంవో నిర్వహణ

**వేముల శ్రీనివాసులు, సీఎం ఓఎస్డీ:** మహిళాశిశు సంక్షేమం, సమాచార, పౌరసంబంధాలు, టూరిజం శాఖలు, ప్రజావాణి, సీఎంఆర్ఎఫ్, సీఎంవోలో కంప్యూటరీకరణ

# బీహెచ్ఈఎల్‌లో మేడే క్రీడల ముగింపు వేడుకలు

■ ముఖ్య అతిథిగా హెచ్ఆర్ జీఎం డాక్టర్ సంధ్య కర్






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మే 1:** మే డేను పురస్కరించుకుని రెండు రోజుల పాటు జరిగిన క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం కమ్యూనిటీ సెంటర్‌లో జరిగింది. బీహెచ్ఈఎల్ రామచంద్రాపురం యూనిట్ లోని పురుషులు, మహిళలు, పిడబ్ల్యూడి కేటగరీ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా భెల్ టౌన్‌షిప్‌లో వివిధ క్రీడా పోటీలు జరిగాయి. ముగింపు కార్యక్రమానికి హెచ్ఆర్, సి అండ్ పిఆర్ జనరల్ మేనేజర్ డాక్టర్ సంధ్య కర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాన్స్ ట్యూటర్ తులసి దేవి మాట్లాడుతూ భెల్ సీసీ డ్యాన్స్ అకాడమీ ద్వారా శిక్షణ పొందిన పిల్లలు సాంప్రదాయ కూచిపూడి నృత్యాన్ని సజావుగా ప్రదర్శించారని ప్రశంసించారు. ఉద్యోగులు, కమ్యూనిటీ సెంటర్ కమిటీ సిబ్బందితో కలిసి పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అంకితభావంతో కృషి చేశారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ ఎజిఎం అమిత్ కుమార్, సీనియర్ మేనేజర్ కె.మయబ్రహ్మ, గుర్తింపు యూనియన్ జనరల్ సెక్రటరీ కె.శ్రీనివాస్, కమ్యూనిటీ సెంటర్ జనరల్ సెక్రటరీ డి.శ్రీకాంత్,స్పోర్ట్స్ సెక్రటరీ కె.రవీందర్, జాయింట్ సెక్రటరీ వి.రామారావు, కల్చరల్ సెక్రటరీ శంకరయ్య, కమ్యూనిటీ సెంటర్ కమిటీ సభ్యులు, యూనియన్, అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను బహుమతులు అందచేసి అభినందించారు

# క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం

■ పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
■ పీజేఆర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మే 1:** అన్ని క్రీడలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో అథ్లెటిక్స్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ ఎంవి ప్రసాద్ (ఎన్ఐఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ముద్దనాస్ తెలంగాణ ఓపెన్ ప్రైజ్ మనీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్" కార్యక్రమానికి పిఏసి చైర్మన్ గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ (ఎన్ఐఎస్) గుర్తింపు పొందిన కోచ్ ఎంవి ప్రసాద్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ టోర్నమెంటును నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని క్రీడలను, క్రీడాకారులను ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని అన్నారు. క్రీడాకారులలో దాగిన సృజనాత్మకతను వెలికితీయడానికి క్రీడా పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. పిల్లలకు చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యం అని, క్రీడలతో శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. తన దృష్టికి వచ్చిన క్రీడాకారుల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ నగర్‌లో ఘనంగా మేడే వేడుకలు



**కూకట్‌పల్లి, మే 01, (నవభూమి ప్రతినిధి) :** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కార్యదర్శి ఆర్. రామచంద్ర రావు నేతృత్వంలో పారిశుధ్య కార్మికులు, కాలనీలో పని చేసే ఇతర కార్మికుల సమక్షంలో ఈ వేడుక జరిగింది. కార్మికురాలు వెంకటమ్మ చేత కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కర్షకులు, కార్మికులతో కలిసి కాలనీలో స్నేహపూర్వక వాతావరణంలో పనిచేస్తున్నామన్నారు. వారి సేవను గౌరవిస్తూ సన్మానించడం మాకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి, జి. ప్రసాద్, మహేష్ రెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీధర్, నాగేందర్ రెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, గ్రానైట్ సూర్యనారాయణ, మూర్తి, మాధవ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల శ్రమను గౌరవించాలి

## - చలనచిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగారావు



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మే 1:** కార్మికుల శ్రమను గౌరవించి వారికి తగిన వేతనం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్యమండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు అన్నారు. మేడే సందర్భంగా సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మదీనగూడలోని ద్వారక నగర్‌లో గురువారం నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు, తెలంగాణ సినిమా రచయితల సంఘం అధ్యక్షుడు పులి అమృత్, సీపీఎం జిల్లా నాయకులు చల్లా శోభన్, భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగరావు మాట్లాడుతూ కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని అన్నారు. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే ప్రపంచ కార్మిక దినోత్సవం అని పేర్కొన్నారు. కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా మే డే నిలుస్తుందని తెలిపారు. ఈ మేడే ఉత్సవాల్లో కార్మిక సంఘం నాయకులు అశోక్, కృష్ణ, భాజీ, పాల్గొన్నారు.

# 139వ మేడే సందర్భంగా కూకట్ పల్లి సీఈ ఆఫీస్ ప్రాంగణంలో పతాకావిష్కరణ



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 1, నవభూమి ప్రతినిధి :** 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్‌లోని సీఈ ఆఫీస్ ప్రాంగణంలో ఘనంగా పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సిటీ సర్కిల్ ప్రెసిడెంట్ కె. వెంకటేశ్వర్లు, సెక్రటరీ హెచ్. శ్యాంసుందర్, గచ్చిబౌలి డివిజన్ సెక్రటరీ వై.వి. రామ్ రెడ్డి, కొండాపూర్ డివిజన్ సెక్రటరీ రాజేందర్ నాయక్, ట్రెజరర్ ఆర్. యాదయ్య, కూకట్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ రామ్ చందర్, సెక్రటరీ ఎస్. రమేష్, ఇబ్రహీం బాగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న శ్రామిక సంఘాల విలువను గుర్తు చేస్తూ పలువురు నాయకులు ప్రసంగించారు. కార్యక్రమానికి కార్మిక సోదరులు నరేందర్, లక్ష్మణ్, సోమేష్ తదితరులు హాజరయ్యారు.

# పదోతరగతిలో 535 మార్కులు సాధించిన శివచందనంకు ఘనంగా సన్మానం



**మేడ్చల్ - మే 1:(నవభూమి ప్రతినిధి)-** మేడ్చల్ మండలం మునిరాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్లో చదివి పదవ తరగతిలో 535 మార్కులు సాధించిన విద్యార్థిని శివచందనను ఘనంగా సన్మానించారు. ఆ గ్రామ మాజీ వార్డు సభ్యులు కూతాడి నరేందర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి 535 మార్కులు సాధించిన శివచందనను అభినందిస్తున్నానని పేర్కొన్నారు

# కూకట్‌పల్లి జోనల్ కార్యాయంలో ఘనంగా మేడే వేడుకలు



**కూకట్ పల్లి, మే 01, (నవభూమి ప్రతినిధి) :** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహన్ పాల్గొని జెండా ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఏఎంసీ శ్రీకాంత్ రెడ్డి, మూసాపేట్ సర్కిల్ వైద్యాధికారి డా. కార్తీక్, స్థానిక ఎస్ఆర్పిలు, ఎస్ఎఫ్ఎలు, జవాన్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

# ఆల్వాల్ ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మే 1:** ఏఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. గురువారం యాప్రాల్ నుండి కౌకూర్ మచ్చ బొల్లారం మీదుగా అల్వాల్ మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఏఐటి సీనియర్ నాయకుడు మహేంద్ర అద్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అల్వాల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి రాజ్ జితేంద్ర నాథ్ మహేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని వారికి కావలసిన పనులను కలిసి సాధించుకుందామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సహదేవ్ కౌసర్ శేఖర్ శ్రీనివాస్ తిరుపతి, కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల గద్దర్ పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అణగారిన హక్కుల పోరాట సమితి నాయకులు సీఎం యాదగిరి, రవిచంద్రన్, ఇతను నాయకులు పాల్గొన్నారు

# కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్- మే: 1 (నవభూమి ప్రతినిధి)** తిరుమల తిరుపతిలోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి వారి దివ్య ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతోనే కార్మికుల హక్కుల సాధన

- మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి
- పట్నంలో ఘనంగా మేడే కార్మిక దినోత్సవ వేడుకలు
- కార్మిక లోకమంతా ఏకం కావాలి - పాలకుర్ల ఐలేశ్ గౌడ్





**ఇబ్రహీంపట్నం, మే 1 (నవభూమి ప్రతినిధి):** కార్మికుల హక్కుల సాధన ఐక్య పోరాటాల ద్వారానే సాధ్యమని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి అన్నారు. మే డే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్ల ఐలేష్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో గురువారం కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని చెప్పారు. కార్మిక చట్టాలని కలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కార్మిక లోకం తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్ల ఐలేష్ గౌడ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం, డిమాండ్ల సాధన కోసం కార్మికలోకమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వానికి కార్మిక సంఘాలు, కార్మికులు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, నాయకులు రాజు, పల్లటి భాస్కర్, ప్రేమ్ కుమార్, జహంగీర్, నగేష్, రవికుమార్, సంతోష్, కర్ణాకర్ రెడ్డి, కృష్ణ, జంగయ్య, వెంకటేష్, భరత్ రెడ్డి, శ్యామ్ లాల్, ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు జియావుద్దీన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం





**కూకట్‌పల్లి, మే 01, (నవభూమి ప్రతినిధి) :** కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పారిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్మికులను ఆత్మీయంగా పలకరించి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పలు నినాదాలు చేసారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశ నిర్మాణంలో కీలక భూమికలైన కార్మికులు, వారి శ్రమను, శక్తిని ప్రతి ఒక్కరం గుర్తించి, గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక దినోత్సవ ఆవిర్భావం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదని, శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే ' మేడే ' అని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ చాల గొప్పదని, ఉదయం లేచి రోడ్లు ఊడవడం లాంటి అనేక పనుల్లో శ్రామికుల శ్రమను గుర్తించాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. శ్రమకి తగిన గౌరవం లభించాలన్నారు. వృద్ధి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కఠిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారన్నారు. ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుందన్నారు. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఎఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, యూత్ నాయకులు జహంగీర్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, పవన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యతకు నిదర్శనం మేడే

**శామీర్‌పేట, మే 01 (నవభూమి ప్రతినిధి) :** కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. మే డే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ అన్నారు. గురువారం 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని తూంకుంట, మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అలియాబాద్ లో జరిగిన మే డే ఉత్సవాల్లో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ పాల్గొని కార్మిక సంఘాల నాయకులకు, కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మాజీ సర్పంచ్ కంటం కృష్ణారెడ్డి, పలువురు నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుంది

## మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 1:** కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు కార్మికుల హక్కులను హరించి వేస్తుందని మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. గురువారం మే డే సందర్భంగా ఓల్డ్ ఆల్వాల్ లేబర్ అడ్డా వద్ద నిర్వహించిన మేడే ఉత్సవాలు ఆయన పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు . గత పది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు . ప్రభుత్వ ప్రైవేటు సంస్థలను అన్నిటినీ బడా బాబులకు అమ్మివేసి ఉద్యోగులను రోడ్డుమీదికి తీసుకొచ్చారని గుర్తు చేశారు . ఏ హక్కుల కోసం కార్మికులు పోరాటం చేశారు వారి హక్కులను ప్రభుత్వాలు దూరం చేస్తున్నాయని అని చెప్పారు . కార్మికుల సంక్షేమ అభివృద్ధి కోసం తన వంతు ఎప్పటికప్పుడు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు . కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జాజుల బాలయ్య , మాజీ కౌన్సిలర్ డోలి రమేష్ , బి ఆర్ ఎస్ సీనియర్ లీడర్ ఢిల్లీ పరమేష్ ఇద్దరు నాయకులు పాల్గొన్నారు.

బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తో పాటు బి ఆర్ఎస్ నాయకులు మల్కాజ్గిరి పార్లమెంటుకు ఎంపీ కి పోటీ చేసిన రాగిడి లక్ష్మారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పేదప్రజల ఆరోగ్య భద్రత సిఎం సహాయనిధి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్- (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి ప్రాంతానికి చెందినఎస్. మంజుల కేరాఫ్ పాపిరెడ్డి ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు 1.75 లక్షల రూపాయలు మంజూరు చేయించి ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో బాధితులకు ఎల్వోసీ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పేదప్రజల ఆరోగ్య సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధి, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ వైద్యం కోసం ఎదురుచూసేవారు ఎల్వోసీ ని పొంది చికిత్సను పొందాలన్నారు.

# కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతర కృషి

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్







**కూకట్ పల్లి, మే 01, (నవభూమి ప్రతినిధి) :** కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేసిందని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. 139వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో గురువారం కేపీహెచ్బీ కాలనీ టెంపుల్ బస్టాప్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన హాజరై ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరం తర్వాత నుంచి పేదల కోసం, హెచ్ఎంటి, ఎన్ఎఫ్సీ, హెచ్‌సిఎల్, హెచ్ఏఎల్, బీహెచ్ఈఎల్, డీఆర్‌డీవో వంటి ప్రముఖ పరిశ్రమలను ఏర్పాటు చేసి వేలాది మందికి ఉపాధి కల్పించిందని వివరించారు. సంజీవరెడ్డి, పి. జనార్దన్ రెడ్డి వంటి నేతలు కార్మికుల పక్షాన నిలిచి విశేష సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఫణికుమార్, ప్రవీణ్ కుమార్, నరసింహారెడ్డి, శంకర్, బచ్చు మళ్ళీ, శివ చౌదరి, పీఆర్ నాయుడు, కోటి, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, శివ, సంధ్యారాణి, సరోజినీ, వనజ, వరలక్ష్మి, యమునా, శృతి, దివ్య, విజయలక్ష్మి, అపర్ణ, జయలక్ష్మి పాల్గొన్నారు

# కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా ప్రభుత్వానికి బుద్ధి రాలేదా

- కూకట్‌పల్లి నల్ల చెరువును వడ్డేపల్లి రాజేశ్వరరావు, కాంతారావుతో కలిసి రాజేందర్ సందర్శన
- మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ విమర్శ





**కూకట్‌పల్లి, మే 01, (నవభూమి ప్రతినిధి) :** కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా, రేవంత్ రెడ్డి సర్కారుకు బుద్ధి రాలేదని, హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చడం తప్ప ప్రజలకు ఉపయోగపడే పని చేయడం లేదని మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ విమర్శించారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని నల్ల చెరువును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావుతో కలిసి ఈటల రాజేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక విధానాలు చేపడుతోందని తీవ్రంగా మండిపడ్డారు.నల్లచెరువు సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, అయితే చెరువు అసలైన విస్తీర్ణంలో మాత్రమే అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. చెరువు మొత్తం విస్తీర్ణం సుమారు 20 ఎకరాలు కాగా, అందులో అసలు చెరువు కేవలం 7 ఎకరాల మేరకే ఉందని, మిగతాది పట్టాభూములే అని గుర్తు చేశారు.బాధితులకు ముందుగా న్యాయం చెయ్యాలని, తర్వాతే పనులు చేపట్టాలన్నారు. ఒకప్పుడు భూమి పోతుందనే భయంతో ఓ మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు మరలా జరగకూడదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. పేదల భూములను లాక్కునే ప్రయత్నాలపై ఖబర్దార్ అంటూ హెచ్చరికలు జారీ చేశారు

# పోరాటాలకు స్ఫూర్తి డే మేడే

**పాల్వంచ మే 1 నవభూమి ప్రతినిది:** కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపు నిచ్చారు. 139వ మే డే సందర్భంగా పాల్వంచ పట్టణ, మండల పరిధిలోని 60 సెంటర్లలో, ఏఐటియుసి అనుబంధ ప్రజా సంఘాలు కార్యాలయాల వద్ద అరుణ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో నగరాన ఉవ్వెత్తున సాగైన పోరాటంలో ఎందరో కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసారని అన్నారు. ఆనాటి పోరాటమే ఎనిమిది గంటల పని విధానమని, కార్మిక చట్టాలని, చికాగో అమరుల స్పూర్తితో నేటి పాలకుల పై పోరాటాలకు కార్మికలోకం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారం లోకి వచ్చినా కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతో పాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ చట్ట సభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎల్ ఐ సి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని..

# కార్మికుల శ్రేయస్సుకై కాంగ్రెస్ పాటు పాడుతుంది: ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు ఐలయ్య



**కుత్బుల్లాపూర్ - మే1:(నవభూమి ప్రతినిధి)** భారతదేశంలో కార్మికుల చట్టాలు రూపొందించింది కాంగ్రెస్ పార్టీ చట్టాలను తొలగించింది బిజెపి రక్షణ కోసం మే డే స్ఫూర్తితో పోరాడాలి ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ పిలుపు జగదిరిగుట్ట హాస్ బెస్ట్ కమాన్ వద్ద భవన నిర్మాణ కార్మికులు అధ్యక్షులు బాలాజీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మేడే కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య గౌడ్ ఐ ఎన్ టి సి జెండా ఎగురవేసి మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు అసంఘటితరంగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు యూపీఎ చైర్మన్ సోనియాగాంధీ గారి నాయకత్వంలో ఏర్పడిందని కార్మికులకు పని 8గంటల చట్టం తెచ్చినది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు కార్పొరేట్ సంస్థలు కార్మికుల హక్కులను కాల రాస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక చట్టాలను తెచ్చి కార్మికులపై పనిభారం మోపుతుందని మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం జనార్ధన్ యాదగిరి తదితరులు పాల్గొని ఘనంగా నిర్వహించారు

# గుండ్ల పోచంపల్లిలో మేడే వేడుకలు



**మేడ్చల్ - మె :1(నవభూమి ప్రతినిధి)** ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే వేడుకలను ఐ ఎన్ టీ యూ సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట అప్ప రెల్ ఎక్స్ పోర్ట్ పార్కు తోపాటుగుండ్లపోచంపల్లిమున్సిపాలిటీ పరిధిలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐఎన్టియుసి నాయకులు కావేరి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కావేరి శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సంక్షేమ కోసం జాతీయ ఐ ఎన్ టి యు సి నాయకులు డాక్టర్ జి సంజీవరెడ్డి ఎంత కృషి చేశారని చెప్పారు. డిజిటల్ ఇండియా స్టార్ట్ ఆఫ్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియాలో దేశంలోని యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా సంఘటిత అసంఘటిత కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కాంగ్రెస్ నేతలు, ఐ ఎన్ టి యు సి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కార్మికుల ఐక్యత ద్వారానే తమ హక్కులను సాధించుకున్నారు

## ■ కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ చౌదరి



**కూకట్‌పల్లి, మే 01, (నవభూమి ప్రతినిధి) :** కార్మికుల ఐక్యత ద్వారానే తమ హక్కులను సాధించుకున్నారని కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ చౌదరి అన్నారు. మే డే సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి మాట్లాడుతూ... మే డే పట్ల ప్రజలలో విభిన్న అభిప్రాయాలు ఉండవచ్చుని, కొంతమంది దీన్ని కమ్యూనిస్టుల పండుగగా చూస్తారన్నారు. మరికొంతమంది ఫ్యాక్టరీలలో పని చేసే కార్మికులకు సంబంధించినదిగా భావిస్తారన్నారు. వాస్తవానికి మే డే అనేది యజమాని కింద పనిచేసే ప్రతి ఒక్కరి హక్కులకు నిదర్శనంగా నిలిచే దినమన్నారు. గూగుల్ ఉద్యోగుల నుండి గృహ సేవలందించే మహిళల వరకూ, ఐటీ రంగ కార్మికుల నుండి క్యాబ్ డ్రైవర్ల వరకూ ప్రతి ఒక్కరు ఈ రోజును తమదిగా భావించాలి అని ఆయన అన్నారు. ఉద్యమ సమయంలో పోలీసులు కాల్పులు జరపడంతో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. కార్మికుల త్యాగాలను గుర్తుచేసే ఈ సంఘటనను గుర్తుగా, ప్రపంచంలోని 170 దేశాలు మే 1వ తేదీని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా జరుపుకుంటున్నాయని తెలిపారు.

# కానాజిగూడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పట్ల వివాదం

## ■ కార్పొరేటర్ సబితా భర్త అనిల్ పై కేసు నమోదు




**అల్వాల్ మే 01, (నవభూమి ప్రతినిధి) :** అల్వాల్ జీహెచ్ఎంసీ డీసీ శ్రీనివాస్ రెడ్డి తీరుపట్ల కార్పొరేటర్ సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు.
తన భర్తపై అక్రమ కేసు నమోదు చేయించి అరెస్ట్ చేయించారని ఆరోపించారు.
విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా అల్వాల్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్ కామాజిగూడలో బస్తివాసులు ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహం వివాదాస్పదంగా మారింది అనుమతి లేకుండా 135 డివిజన్ వెంకటాపురం కార్పొరేటర్ సబిత భర్త అనిల్ కిషోర్ అనుమతి లేకుండా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయించారని
అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అల్వాల్ సీఐ రాహుల్దేవ్ కు ఫిర్యాదు చేశారు . ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు విచారణ లేకుండానే




అనిల్ కిషోర్ గౌడ్ పైన కేసు నమోదు చేశారు. గురువారం ఉదయం అనిల్ కిషోర్ గౌడ్ పోలీసులు రమ్మంటున్నారని పోలీస్ కానిస్టేబుల్ అనిల్ కిషోర్ గౌడ్ పోలీస్ స్టేషన్ తీసుకువచ్చారు . తన వద్ద ఉన్న ఫోన్లు తీసుకొని ఎవరిని సంప్రదించకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తున్నారు. తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, దళిత సంఘాల నేతలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఆందోళన చేశారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి చేరుకొని అక్రమ అరెస్ట్ ను ఖండించారు. అరెస్ట్ చేసిన అనిల్ కిషోర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడంతో, పరిస్తితి చేజారిపోయే పరిస్థితి ఉన్నదని గ్రహించి పోలీసులు వదిలి పెట్టారు. తన భర్తపై కక్ష్యపూరితంగా పిర్యాదు చేసిన డీసీ పైన కార్పొరేటర్ సబిత పిర్యాదు చేశారు. సబిత పిర్యాదును స్వీకరించడానికి పోలీసులు నిరాకరించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లికి డీసీ తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. డీసీ పైన కేసు నమోదు చేయకపోతే రేపు దళిత సంఘాల నాయకుల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి స్పందన

**కుత్బుల్లపూర్ - మే 1:(నవభూమి ప్రతినిధి)** మండలం జీడిమెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 బ్యాచ్ కు చెందిన పదో తరగతి విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కు విశేష స్పందన లభించింది. జీడిమెట్ల గ్రామంలోని లైన్స్ క్లబ్ ఆఫ్ ఇండియా లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఉదయాన్నేఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు చేరుకొని ముందుగా సరస్వతి పూజ, జ్యోతి ప్రజ్వలనతోసమావేశాన్నిప్రారంభించారు.పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి జ్ఞాపకాలనునెమరువేసుకున్నారు. కొన్ని సంవత్సరాల విరామం తర్వాత ఒక్క చోట చేరిన ఆ క్షణాలు ఉద్వేగభరితంగా మారాయి. ఒకరునొకరు ఆప్యాయంగా పలకరించుకొని బాగోద్వేగానికి లోనయ్యారు. తమ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. పదో తరగతి పాసై 23 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని వారు తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు.



ఆనాటి ఉపాధ్యాయులు మాజీ ప్రధానోపాధ్యాయుడు కృష్ణ మూర్తి అలనాటి ఉపాధ్యాయులు గోపాలకృష్ణ,మోహన్ రెడ్డి, యాదగిరి మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తించుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరపురానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో 2001- 2002 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**గుండాల మే 1 నవభూమి:** ప్రపంచ కార్మికుల పోరాట దినోత్సవం 139వ మే డే సందర్భంగా గుండాల మండల కేంద్రంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టి యు సంఘాల ఆధ్వర్యంలో గుండాల (కొత్త గుంపు) సెంటర్లో హమాలీ సంఘం ఆధ్వర్యంలో, గుండాల ప్రధాన రహదారి పక్కల న్యూడెమోక్రసీ పార్టీ స్థలం (ఏపీఆర్) సెంటర్లో అరుణ పతాకాలు ఎగరవేసి ఘనంగా మేడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న లు పాల్గొని మాట్లాడుతూ చికాగో కార్మికులు చిందించిన రక్తముతో సృష్టించినదే ఎర్రజెండా అని కొనియాడారు. ఎర్రజెండా వెలుగులో ప్రపంచంలో, దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని, పీడిత ప్రజలు పోరాడి అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. రాచరిక ప్రభుత్వాలను సైతం నేలమట్టం చేసిన చరిత్ర ఎర్రజెండాకు ఉన్నదని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఎర్రజెండా నాయకత్వంలో అనేక తిరుగుబాట్లు జరిగాయని, భూమి సమస్య ప్రాతిపదికన దున్నేవానికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాల భూములను పీడిత ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండాకే దక్కిందని అన్నారు. మేడే చికాగో కార్మికుల అందించిన పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్ టి యు అరెం నరేష్, పర్శక రవి, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణన్న, బానోతు లాలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్‌కు అవమానం




**కుత్బుల్లాపూర్ - మె :(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఛాంబర్ లో అంబేద్కర్ ఫోటో తొలగింపు తగదు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గతంలో మేయర్ ఛాంబర్, ప్రస్తుత కమిషనర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డా. బీ ఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని తొలగించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టడంఎంతవరకుసమంజసం. ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్య మంత్రి ఫోటో పెట్టడాన్ని తప్పు పట్టడం లేదు.కానీ అంబేద్కర్ ఫోటో తొలగించి అదే స్థానంలో పెట్టడం వల్ల రాజ్యాంగ నిర్మాతను అవమాన పరిచినట్లు అవుతుంది. అంబేద్కర్ గారి ఫోటో పక్కనే ముఖ్యమంత్రి గారి ఫోటో పెట్టండి కానీ అంబేద్కర్ ను అవమానించడం మాత్రం సరైంది కాదు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఈ విధంగా వ్యవహరించడాన్ని ఏ విధంగా చూడాలి. వెంటనే కమిషనర్ డా. బీ ఆర్ అంబేద్కర్ గారి ఫోటో ను ఛాంబర్ లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాంకేవీపీఎస్,దళిత ఐక్యవేదిక, అంబేద్కర్ సంఘాలు

# దేశాభివృద్ధికి కార్మికులే పట్టుగొమ్మలు : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మే 1:(నవభూమి ప్రతినిధి)** మేడే" దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ పరిధిడి.పోచంపల్లిలోని ఆల్కలీ మెటల్స్ యూనిట్-2 నందు బిఆర్ఎస్ కార్మిక విభాగంఅధ్వర్యంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ...దేశాభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలని, కార్మికులు లేని అభివృద్ధి శూన్యమని అన్నారు. అనంతరం కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిక్, ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్, కార్మికులు వేణు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి నవభూమి మే 01-** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడురంగినేని సత్యనారాయణ రావు ఏకైక పుత్రిక నీరజ-వెంకట్ శంతన్ రావుల వివాహ వేడుకలో, బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు

# ఘనంగా ఈసిఐఎల్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, మే 1,(నవభూమి న్యూస్):** ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసిఐఎల్ )లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని మేడే కార్మికులు, యూనియన్ నాయకులు ఉత్సాహపూర్వకంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈసిఐఎల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిహెచ్. భాస్కర్ రెడ్డి,ప్రధాన వక్తగా పాల్గొని కీలక అంశాలపై ప్రసంగించారు.

1. ప్రస్తుతం ప్రభుత్వ రంగ సంస్థలలో అమలవుతున్న కొత్త కార్మిక వ్యతిరేక విధానాలను ఖండించారు, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జాతీయ కార్మిక సంఘాలతో కలిసి పోరాటంలో ముందుంటామని ప్రతిజ్ఞ చేశారు,

2. వేతన సవరణ (వేజ్ రివిజన్) అత్యవసరాన్ని, తద్వారా ప్రస్తుతం కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను అధిగమించేందుకు అనుకూలమైన మంచి వేతన సవరణ అవసరమని, దానిని సమర్థవంతంగా సాధించుకుందామని తెలియచేశారు. 3. ప్రపంచవ్యాప్తంగా ఏ ఐ (కృత్రిమ మేధస్సు) మరియు యాంత్రీకరణ వల్ల కలిగే ఉపాధి నష్టాలపై హెచ్చరికలు వ్యక్తం చేశారు, వాటిని అత్యవసర పరిస్థితులకు మాత్రమే పరిమితం చేయాలని తెలిపారు. 4. ఉత్పాదకత, సేవల రంగంలో ప్రపంచంతో పోటీ పడటానికి ప్రభుత్వ రంగ సంస్థలు నైపుణ్యాలను అధునాతనం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈసిఐఎల్ లోని వివిధ యూనియన్ నాయకులు, శాశ్వత మరియు కాంట్రాక్టు ఉద్యోగులు సామూహికంగా పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో ఈసిఐఎల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ-జోషి, ట్రెజరర్-ప్రవీణ్, జి.శ్రీధర్, రాజశేఖర్, బాలక్రిష్ణ, పి.శ్రీధర్, బి.వెంకటేష్, ఆంజనేయులు, భీంరెడ్డి లక్ష్మి మరియు బి.రమేష్ మాట్లాడుతూ కార్మిక ఉద్యమం చారిత్రక మహత్యం, ఐక్యత శక్తిని ప్రదర్శించే విధంగా సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్, యూసఫ్, వర్లు, గండాలు, పవన్, నరేందర్ రెడ్డి, రమణ, లక్ష్మయ్య, బి.శ్రీను, బాలసింగ్, సోమరాజు, ఎ.శ్రీధర్, శ్రావణ్, ముఖేష్, అచ్చిబాబు, పోసిబాబు, ప్రశాంత్, శివశంకర్, యాదగిరి, జయశంకర్, జనార్ధనరెడ్డి, కె.శివకుమార్, తదితర కార్మిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మేడే)విజయవంతం చేశారు.

# మేడ్చల్‌లో ఘనంగా మేడే ఉత్సవాలు





**మేడ్చల్ - మే:1(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ లో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మందాపురం నరేష్ ఆధ్వర్యంలోజెండానుఆవిష్కరించారు.ఈ సందర్భంగా మందపురం నరేష్ మాట్లాడుతూ మేడే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ జరుపుకుంటారని, ఇది కార్మికుల హక్కు అని గుర్తు చేశారు, ఈ హక్కును కాలరాసే విధంగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలువ్యవహరిస్తున్నాయని వాపోయారు. బిజెపి ప్రభుత్వం లౌకిక ప్రజాతంత్ర మౌలిక విలువలను కాలరాస్తున్నాదని మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య అశాంతిని కులమత వైశ్యామాలని పెంచి పోషిస్తుందని ఆరోపించారు. వీటిని కార్మికులందరూ తిరస్కరించి, ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల రద్దుచేసి, 4 లేబర్ కోడులు రూపొందించింది, కానీ కార్మిక వర్గం చేస్తున్న పోరాటల వల్ల గత ఐదు సంవత్సరాలుగా అమలు చేయలేకపోయింద ని తెలిపారు. కానీ 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి ప్రభుత్వం ఈ కోడులను అమలు అమలు చేయాలని భావిస్తుందని, కాబట్టి కార్మికులందరూ వీటిని తిప్పికొట్టేలా కార్మికులందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల నాయకులుకొమరయ్య,డి.నర్సింగరావు యాదగిరి, పూజ ,విజయలక్ష్మి రవి ,రంజిత్ రెడ్డి ,భూమిగారి చంద్రశేఖర్, మన్నె ప్రశాంత్ , తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

## ■ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



**కుత్బుల్లాపూర్ - మే :1(న వభూమి. ప్రతినిధి )** నిజాంపేట్ పరిధిలో బాచుపల్లి గ్రామం నందు సర్వేనెంబర్ 345, 406 రేణుక ఎల్లమ్మ కాల నీ నందు 30 ఫీట్ల రోడ్డుని 40 చెట్ల అప్రోచ్ రోడ్ గా చూపించుకొని అక్రమ అనుమతులు %తీఅఓవ ష్ట్రుతీఅఓశీఅ% డెవలపర్స్ వారు అనుమతులు పొందడంపై సర్వేనెంబర్ 486 ప్లాట్ నెంబర్ 114 రేణుక ఎల్లమ్మ కాలనీలో మూడు మీటర్ల రోడ్డు స్థలం అనుమతులకు వీరుద్దంగా ఆక్రమించుకొని నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ కాలనీ లేఔట్ రోడ్లన్నీ కూడా 30 ఫీట్లలో మాత్రమే ఉన్న %=అఓవ ష్ట్రుతీఅఓశీఅ% డెవలపర్స్ మాత్రం అప్రోచ్ రోడ్ 40%ట్% ఉండాలి కానీ 30%ట్% రోడ్తో అక్రమ నిర్మాణం అనుమతులు ఎలా మంజూరు చేశారు అని ప్రశ్నించడం కాకుండా తక్షణం%=అఓవ ష్ట్రుతీఅఓశీఅ% నిర్మాణం అనుమతులు రద్దు చేయాలని రేణుక ఎల్లమ్మ కాలనీలో సర్వేనెంబర్ 486 ప్లాట్ నెంబర్ 114 టీఎస్పీ పాస్ ఇన్స్టంట్ అనుమతులు రెండంతస్తుల పొందడమే కాకుండా 25 ఫీట్ల రోడ్లో మూడు మీటర్లు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేయడం దీనిపై గతంలో మేము ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు సర్వే చేసి మార్కింగ్ మాత్రమే చేసి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొని, కాంగ్రెస్ నేత రోడ్







ఆక్రమణ అక్రమ నిర్మాణం ఎలాంటి ఆటంకం లేకుండా జరగడానికి మున్సిపల్ అధికారుల సహకారమే కారణమని, తక్షణమే రోడ్ ఆక్రమణ పై కూల్చివేయాలని అనుమతులు రద్దు చేయడం కాకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, కవితా రెడ్డి,అరుణ్ రావు, పివి శ్రీనివాస్, మాధవరావు, మురళి, రెడ్డి పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల స్వాగతం



**కత్బుల్లాపూర్ - మే :1(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు నిన్న రాత్రి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి విధేశీ పర్యటన విజయవంతంగా పూర్తిచేసుకొని స్వదేశానికి విచ్చేసిన సందర్భంగాశంషాబాద్విమానాశ్రాయంలో ఘస్వాగతంపలికినకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని శాల్వాతో సత్కారించి మర్యాదపూర్వకంగా కలిశారు.

# 68వ జాతీయ క్రీడలు డిల్లీ జీర్ ఇంటర్నేషనల్ స్కూల్లో స్కేటింగ్ పోటీలు







**హైదరాబాద్ - మె 1:(నవభూమి ప్రతినిధి)** ఢిల్లీ 68వ జాతీయ క్రీడలు ఢిల్లీజీర్ ఇంటర్నేషనల్ స్కూల్ లో స్కేటింగ్ పోటీలు ఏప్రిల్ 30 నుండి మే 5 వరుకు జరుగుతాయి.తెలంగాణ నుంచి మొత్తం 48 మంది స్కేటర్లు అండర్ 11, అండర్ 14, అండర్ 17, అండర్ 19 విభాగంలో బాలూరు బాలికలు పాల్గొన్నారు. బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి స్పోర్ట్స్ తెలంగాణ రాష్ట్ర స్కేటర్స్ ని ప్రోత్సాహం చేయడానికే హైదరాబాద్ నుండి ఢిల్లీ వరకు ప్రత్యేకం వచ్చి అభినందనలు తెలియజేసారు . తెలంగాణ నుంచి వచ్చిన తల్లిదండ్రులకు వారి కృషికి అభినందనలు తెలియజేసారు. తెలంగాణ స్కేటర్స్ గేమ్స్ అన్నీ వీక్షించి వారికి ప్రత్యేక ప్రోత్సాహం అందచేశారు. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం చేసిన ఆర్గనైజింగ్ సీక్రెటీ జక్కయ్య, టీమ్ మేనేజర్ రవికాంత్, టీమ్ కోచ్ శ్రీరామ్ కి శుభాకాంక్షలు తెలియజేసారు.

# విద్యార్థులను అభినందించిన తహసిల్దార్

**మహాముత్తారం మే01 నవభూమి:** మహాముత్తారం మండలం దొబ్బలపాడు ఆదర్శ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు పిలుమరి సాహితీ (544), రుషిత (538), వంశీ (527) హరీష్ (516) విద్యార్థులు మండల స్థాయిలో టాప్ మార్కులు సాధించగా వారిని మండల తహసిల్దార్ దండు శ్రీనివాస్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ భూక్య రవి నాయక్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అభినందించారు

# డబిల్‌పూర్ గ్రామంలో గ్రామ కంఠం భూమిలో అక్రమ నిర్మాణం

- ■ అక్రమ నిర్మాణం పూర్తియిన అటు వైపు చూడని అధికారులు
- ■ అధికారుల తీరుపై ఆగ్రహం



**మేడ్చల్ - మే:1(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మండలం డబిల్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సెట్ బ్యాక్ లేకుండా . ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామకంఠం స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణం పై అధికారులు సందిగ్ధంలో పడ్డారు. డబిల్పూర్ గ్రామపంచాయతీ పక్కనే ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. అయితే స్థానికుల ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీ అధికారులు ఆ షెడ్డు యజమానికి నోటీసులను అందజేశారు. అయినా షెడ్డు నిర్మాణం మాత్రం ఆగలేదు. ఈ విషయం పక్కనే ఉన్న గ్రామపంచాయతీ అధికారులు చూస్తున్నప్పటికీ ఈ అక్రమ నిర్మాణాన్ని మాత్రం అడ్డుకోలేదు. షెడ్డు నిర్మాణం పూర్తి కావడం.. షెడ్డుకు షట్టర్లను బిగించడం చకచకా జరిగిపోయింది. అయినా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించారు. ఈలోపు పత్రికలలో కథనాలు రావడం.. జిల్లా ఉన్నతాధికారుల నుండి ఒత్తిడి రావడంతో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి సదరు అక్రమ నిర్మాణదారున్ని పిలిచి షెటర్ల నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? ఉంటే చూపించాలి అంటూ ఒత్తిడి తెచ్చారు. ఇందుకు షట్టర్ యజమాని అనుమతులు చూపించడానికి రెండు రోజులు గడువు అడిగారు. గడువు పూర్తయిన అనుమతులు మాత్రం అధికారులకు చూపించలేదు.

**మరి ఇప్పుడు ఏంటి పరిస్థితి?**

అక్రమ నిర్మాణం పూర్తయిపోయింది.. అద్దెకు ఇవ్వడానికి సైతం షెడ్డు సిద్ధం చేశారు.. ఈ షెడ్డు కు అనుమతులు లేవు.. దానికి తోడు సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేపట్టారు. ఈ పరిస్థితుల్లో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి గాని, పంచాయతీ శాఖ జిల్లా అధికారులు ఈ షెడ్డు పై ఎలాంటి చర్యలు తీసుకుంటారు అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. షెడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూసి.. నిర్మాణం పూర్తయ్యాక నీ దగ్గర ఎలాంటి అనుమతులు ఉన్నాయి అంటూ ప్రశ్నించడం చూస్తుంటే పరోక్షంగా ఈ షెడ్డు నిర్మాణానికి అధికారులు సహకరించారు అన్న అనుమానాలు కలుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇలా ఎవరికి వారు ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణ చేపట్టుకుంటూ పోతే పరిస్థితి ఏంటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఈ షెడ్డుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని స్థానికులు నిలదీస్తున్నారు. నిర్మాణం పూర్తయ్యే వరకు అధికారులు ఏం చేశారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీంతో ముందు గొయ్యి వెనుక నొయి అన్న చందనంగా అధికారుల పరిస్థితి తయారయింది

# కార్మిక ప్రజావ్యతిరేక కేంద్ర ప్రభుత్వాన్ని పాతరేద్దాం

- ■ కదం తొక్కిన కార్మికలోకం







**కుత్బుల్లాపూర్ - మే 1:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి ఏరియాలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక దీక్ష దినం మేడే సందర్భంగా పతాకావిష్కరణలు , కార్మిక ప్రతిజ్ఞ చేయడం,ర్యాలీ, శ్రమను గుర్తిద్దాంబిశ్రమను గౌరవిద్దాం, అనే ఉద్దేశంతో మున్సిపల్ పారిశుధ్య కార్మికులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాలనుదేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ139 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు పోరాడి, ,ప్రభుత్వం యొక్క దాష్టీకానికి బలైన మృతవీరులనస్మరించుకుంటూ వారి యొక్క స్ఫూర్తితో కార్మిక ప్రజా పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఆనాడు పోరాడి సాధించిన ఎనిమిది గంటల పని దినాన్ని ఈరోజు కేంద్ర ప్రభుత్వం 12 గంటలకు పెంచి కార్మికుల యొక్క శ్రమను పెట్టుబడిదారులకు దారా దత్తం చేయాలని చూస్తుందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్ గా అమలు చేయాలని చూస్తుందన్నారు. ఐదు సంవత్సరాల నుండి లేబర్ కోడ్స్ అమలు కాకుండా కార్మికులోకం పోరాటాలతో నియంత్రిస్తుందని కొనియాడారు. పాలకుల శ్రేయోభిలాషులైన బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు అపరిమితమైన లాభాలు కల్పించాలని తహతలాడుతుందన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చి పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున లాభాలను సమకూర్చాలని కేంద్ర ప్రభుత్వం తహతహలాడుతుందన్నారు. ప్రభుత్వ విధానాలకు ప్రతిఘటన, పోరాటాలు క్రమంగా ఊపొందుకుంటున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం లౌకిక ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టి పెట్టాలని చూస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద కార్పొరేట్ బిజెపి విధానాల వల్ల దేశంలో కుల మత ప్రాంతీయ విభేదాలు దురాహంకార ధోరణులు పెరుగుతున్నాయని అన్నారు. కార్మిక వర్గం ఇతర వివిధ ప్రజానీకం నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం సాగిస్తూనే పెట్టుబడిదారీ విధానంలోని డొల్లతనాన్ని బహిర్గతం చేయడం కోసం సిఐటియు ప్రజా పోరాటాలు నిర్వహించాలనికోరుకుంటున్నదన్నారు కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియూ నిర్వహించేపోరాటాలలోకార్మికులందరూఐక్యంగాకలిసిరావాలనిపిలుపునిచ్చారు. ఈ 139 మే డే సందర్భంగా బాచుపల్లిలో ఇండస్ట్రియల్ ఏరియా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్, ఇంద్రానగర్ మెయిన్ రోడ్డు వద్ద భీ. మాణిక్యం, మున్సిపల్ కార్యాలయం వద్ద కే లక్ష్మి, అంబేద్కర్ ఎస్సీ కాలనీ లో మున్సిపల్ నాయకులు నరసింహ,రాజీవ్ గాంధీ నగర్ లో ఎన్ యాదయ్య,జండా ఆవిష్కరణలు నిర్వహించడం జరిగింది. తరువాత కార్మికులందరూ కార్మిక దీక్ష దినం మేడే సందర్భంగా దీక్ష వహించి మృతవీరులను స్మరించుకోవడం జరిగింది. మున్సిపల్ వార్డ్ ఆఫీసు దగ్గర నుండి ఎస్సీ కాలనీ మీదుగా బాచుపల్లి చౌరస్తా మరియు మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. శ్రమను గుర్తిద్దాం శ్రమను గౌరవిద్దాం ఉద్దేశంతో పారిశుధ్య కార్మికులు పోచమ్మ మరియు నరసింహాలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే పోచమ్మ ఈ నాగమ్మ కే రేణుక ఎన్ భాగ్యలక్ష్మి ఆర్ సువర్ణ కే మౌనిక బాలయ్య దుర్గయ్య కే సత్యమ్మ యాదన్న శ్రీను ప్రవీణ్ మాధవి రాజశేఖర్ సతీష్ తదితర కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# మేడే శ్రమదోపిడీకి వ్యతిరేకంగా యావత్ ప్రపంచ కార్మికుల ఐక్యతకు చిహ్నంగా చూడాలి

**హైదరాబాద్ 01, ఏప్రిల్ (నవభూమి):** క్రిస్‌క్యాపిటల్ అనుబంధ సంస్థ సెపియా ఇన్వెస్ట్‌మెంట్స్ దన్ను గల ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ కంపెనీ అయిన కరోనా రెమెడీస్ లిమిటెడ్ తమ పబ్లిక్ ఇష్యూకి (ఐపీవో) సంబంధించి ముసాయిదా పత్రాలను (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. దీని ప్రకారం కంపెనీ ఆఫర్ ఫర్ సేల్ విధానంలో మొత్తం రూ. 800 కోట్లు సమీకరించనుంది. ఇష్యూ కింద జారీ చేసే షేర్లు బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈలో లిస్ట్ చేయబడతాయి. మహిళల ఆరోగ్య సంరక్షణ, కార్డియో-డయాబెటో, నొప్పి నివారణ, యూరాలజీ తదితర ఉత్పత్తులను కంపెనీ తయారు చేస్తోంది. జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ (గతంలో ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్), కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# సోదర సోదరీమణులకు కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు: మాజీ డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్ - మే 1:(నవభూమి ప్రతినిధి)** మేడే సందర్భంగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభ్యులు ఏర్పాటు చేసినఅంతర్జాతీయ కార్మికుల దినోత్సవంవేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ మునిసిపల్ కార్యాలయం వద్ద ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలో పాల్గొన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేష్, సీనియర్ నాయకులు నగేష్ చారీ, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజు అని, అన్ని రంగాల్లో కార్మికులు ఎనలేనిసేవలను అందిస్తున్నారని,కార్మిక సోదర సోదరీమణులకు అందరికీ వందనాలు తెలుపుతూ మరోమారు కార్మిక సోదరులకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ యూనియన్ సభ్యులు దుర్గయ్య,యాదయ్య, మేకల బాలకృష్ణ, శామ్, జీతాయ్య, యేసు రామ్, సురేష్, అంజయ్య, నర్సమ్మ, అమృత, యాదమ్మ,కార్మికు సోదర సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌కు విద్యా కిరీటం, డీఈవో కృషికి గుర్తింపు

**మహబూబాబాద్ టౌన్, మే 1, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా, గురువారం టీఎన్‌జీఓఎస్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి, కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ వి. రాజేశ్వర్, ఏసీజీఈ ఎం. శ్రీరాములను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ఎం. గణేష్, జనరల్ సెక్రటరీ ఎం.డి. ముజాహిద్, ఆఫీస్ సూపరింటెండెంట్లు ఎ. ఉమామహేశ్వర్, కె. జ్యోతి, చి. శ్రీనివాస్, ఎస్.బీ. శ్రీనివాస్, ఎం.డి. సమద్ అహ్మద్, ఎం. శ్రీకాంత్, ఎం. రమేష్ తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నింగి నేల ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి స్మారక అవార్డు ప్రధానోత్సవం




**మేడ్చల్ - మే :(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ వేగుచుక్క శ్రీకాంతాచారి ఎమ్మెల్సీ మధు సూదనాచారి90 మంది ఉద్యమకారులకు అవార్డుల ప్రధానం శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ కు సన్మానం తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాన్ని సైతం అగ్నికి ఆహుతి చేసి తెలంగాణ ఉద్యమానికి అగ్గిరాజేసిన తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి అని, అతని త్యాగం వెలకట్టలేనిదని అతని త్యాగ ఫలితమే నేడు మన తెలంగాణ అని శాసనమండలి సభ్యులు మధుసూదనాచారి అన్నారు మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, తెలంగాణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక వహించిన విశ్వకర్మ ముద్దుబిడ్డ శ్రీకాంతాచారి అతడు మా జాతి రత్నం అని కొనియాడారు, ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన నింగి నేల మేము సైతం సభ్యులను ఆయన పేరుపేరునా అభినందించారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ శ్రీకాంత్ చారి పేరున ఏదైనా ఒక స్మృతి వనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంత గొప్ప కార్యం హైదరాబాదులోనే కాకుండా దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరిగేలా చూస్తానని ఆయన మాట ఇచ్చారు, శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకాంతాచారి కి మా కుటుంబానికి చేసింది చాలా తక్కువ అని హైదరాబాదులో ఎల్బీనగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న హాస్పిటల్ కు శ్రీకాంత్ చారి పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, విశ్వకర్మ మను మయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విశ్వకర్మలది ప్రముఖ పాత్ర అని



శ్రీకాంతాచారి మారోజు వీరన్న తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమ ఉస్మానియా యూనివర్సిటీ

ముద్దుబిడ్డ దరువు అంజన్న లాంటివాళ్ళు ఎందరో తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపారని అన్నారు, నింగి నేల మేము సైతం సలహాదారులు ఉద్యమ నేత దరువు అంజన్న మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం శ్రీకాంతాచారి జయంతి, వర్ధంతులను అధికారికంగా జరపాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ సందర్భంగా తెలంగాణ నలుమూలల నుండి విచ్చేసిన తెలంగాణ ఉద్యమంలో విరోచితమైన పోరాటపటిమ చూపి జైలు పాలై కేసులు పెట్టుకొని ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదరణకు నోసుకోలేని అసలు సిసలైన ఉద్యమకారులను నింగి నేల మేము సైతం శ్రీకాంతా చారి మెమోరియల్ అవార్డును 90 మంది ఉద్యమకారులకు ఇచ్చి ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో రాళ్ల బండి విష్ణు పుల్లోజు అశోక్ చారి వీరాచారి సంగీత దర్శకులు విష్ణు కిషోర్ సినిమా హీరో రఫీ రోషం బాలు , గుండ్రాతి శారద నింగి నేల మేము సైతం గౌరవ అధ్యక్షులు యాదగిరి ప్రసన్న కుమారస్వామి రోహిణి అనురాధ గౌడ్ శివారెడ్డి ఇందిరా సతీష్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కళాకారులు పాడిన పాటలు సభను కంటతడి పెట్టించాయి.





# ప్రతి పనిలో ప్రతీ కార్మికుడి కష్టం..చెమట చుక్కలు ఉన్నాయి

■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - మే1 :(నవభూమి ప్రతినిధి)** మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వసుధ ఫార్మా, ఆంధ్ర పాలిమర్స్ పరిశ్రమలలో నిర్వహించిన వేడుకలకు కార్మిక నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక విభాగం జెండాను ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేశ నిర్మాణంలో ప్రతీ కార్మికుడి కష్టం, చెమట చుక్కలు ఉన్నాయని, కార్మికుల ద్వారానే దేశ ప్రగతి సాధ్యమని అన్నారు.ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్.

ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు నిర్వహించిన వేడుకల్లో యూనియన్ సెక్రటరీ ఎం.శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు డి.అశోక్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసంజిత్ మండల్, జాయింట్ సెక్రటరీ దుర్గా ప్రసాద్ పాల్గొని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.వసుధ ఫార్మా యూనిట్ -1 లోవసుధ ఫార్మా యూనిట్ -1 లో నిర్వహించిన మే వేడుకల్లో కార్మిక నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్



కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ మోహన్ కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రవీణ్,ట్రెజరర్సత్యనారాయణ రాజు లు పాల్గొని ముఖ్య అతిథులను సత్కరించారు.ఆంధ్ర పాలిమర్స్ లో...

ఆంధ్రా పాలిమర్స్ నందు నిర్వహించిన మే వేడుకల్లో యూనియన్ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై యూనియన్ కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ప్రధాన కార్యదర్శి డి.రసూల్, ఉపాధ్యక్షులు డిఎంసి రమేష్, జాయింట్ సెక్రటరీ పి.రవి కిరణ్, ఆర్గనైజర్ డి. జోగ రావు, ట్రెజరర్ ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, యేసు, నదీమ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు

# ఎచ్‌ఎంటి, గ్లాండ్ ఫార్మా కంపెనీలో కార్మికుల జెండాను ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్- మే 1(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని ఎచ్‌ఎంటి, గ్లాండ్ ఫార్మా కంపెనీలో మాజీ ఎమ్మెల్యే,, లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్ మే డే సందర్భంగా కార్మికుల జెండాను ఎగరవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం కార్మికులతో కలిసి కొద్దిసేపు ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూమే డే సందర్భంగా కార్మిక శ్రమజీవులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్ల కోసం 5 లక్షల ప్రమాద బీమాను అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్‌ఎంటి, గ్లాండ్ ఫార్మా కంపెనీ కార్మిక నాయకులు, కార్మికులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# గాయత్రి గ్రామర్ పాఠశాల విద్యార్థులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - మే1 :(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నిన్న విడుదలైన పదవ తరగతి ఫలితాలలో గాయత్రి గ్రామర్ పాఠశాలలో 15 మంది విద్యార్థులకు 500పైమార్కులు వచ్చినసందర్భంగావారినిఅభినందించిశాలువాతోసత్కరించారు.అనంతరం పలు స్థానిక సమస్యలపై తన వద్దకు వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కూనశ్రీశైలంగౌడ్మాట్లాడుతూ విద్యార్థుల,భావితరాల భవిష్యత్తుకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగానికి ముఖ్య ప్రాముఖ్యత ఇచ్చారన్నారు..రాష్ట్రంలోవిద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, స్నాక్స్ పౌష్టిక పదార్థాలతో కూడిన ఆహారం అందించడంజరుగుతుందన్నారు. పదవతరగతి, ఇంటర్మీడియట్విద్యార్థులకు మంచి ఫలితాలు రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలలు, సంక్షేమ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు



# ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు







**కుత్బుల్లాపూర్ - మే :(నవభూమి ప్రతినిధి )** 139 వ మేడే సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ లో, శ్రీనివాస్ నగర్ బస్ స్టాప్ లో, 126 డివిజన్ శ్రీనివాస్ నగర్ లో, మక్దుం నగర్ లో, అంజయ్య నగర్ లో, బీరప్ప నగర్,జగదిరిగుట్ట చివరి బస్ స్టాప్ వద్ద, జగద్గిరిగుట్ట డంపింగ్ యార్డ్ వద్ద, రంగారెడ్డి నగర్డివిజన్లోనిగుబురుగుట్ట, ఆల్ బెస్టాఫ్ కమాన్,రంగారెడ్డి నగర్ బస్ స్టాప్ వద్ద, గిరి నగర్,గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం, ఐడిపిఎల్ ఆటో యూనియన్, మున్సిపల్ కార్యాలయం, ఉషోదయ టవర్స్, షాపూర్ నగర్, హమాలీ అడ్డా, గండి మైసమ్మ చౌరస్తా, దుండిగల్ గ్రామంలో, ఆర్టీసీ డిపో తదితర ప్రాంతంలో నేడు ఏఐటియుసి, సిపిఐ జండాలను ఎగురవేయడం జరిగింది. షాపూర్ నగర్ హమాలి అడ్డ వద్ద ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ గారు ఏఐటియుసి జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు గారు అధ్యక్షత వహించగా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి స్వాగత ఉపన్యాసం చేయగా ముఖ్య అతిథిగా ప్రముఖ శాస్త్రవేత్త సోమ సుందర్ గారు హాజరై ప్రసంగించడం జరిగింది. 139 సంవత్సరాల క్రితం పని గంటల కోసం కార్మికులు పోరాటం చేస్తే అది తర్వాత కార్మికులలో స్ఫూర్తిని నింపి కార్మిక హక్కులను సాధించుకోవడం జరిగిందని నాడు కార్మికులు సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాస్తున్నారని వాటిని ప్రజలు అడగకుండా చేయడానికి అన్ని అంశాలను మతము, దేవుడు అనే పేరుతో ముడిపెట్టి ప్రజలలో కార్మిక చైతన్యాన్ని తొలగించి మత చైతన్యాన్ని తీసుకువచ్చి వారిని వారి హక్కుల నుంచి దూరం చేస్తున్నారని విమర్శించారు, ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి కార్మికులను వాళ్ల వాళ్ల భార్యల దగ్గర కూర్చోవడం కంటే పని చేయడమే మేలు అని మాట్లాడడం దానిని బూర్జువవర్గ ప్రతినిధులైన బిజెపి కాంగ్రెస్, టిఆర్ఎస్ లాంటి పార్టీలు వారికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడ లేదని వారి మాటలకు వ్యతిరేకంగా మాట్లాడింది కేవలం కమ్యూనిస్టులేనని కమ్యూనిస్టుల అసలు లక్ష్యం కూడా కార్మిక రాజ్యం ఏర్పాటు చేయడమేనని కావున కార్మికులందరూ చైతన్యవంతమై కార్మిక పార్టీలను ప్రోత్సహించాలని కోరడం జరిగింది. ఈ సమావేశం మరో అతిథులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యేసు రత్నం మాట్లాడుతూ కార్మికుల పని గంటల దినాలు, కనీస వేతనాలు,యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, ఈ ఎస్ ఐ, పిఎఫ్ లాంటి సంక్షేమ పథకాలను నేడు కార్మికులు అందుకుంటున్నారంటే అది ఏఐటీయూసీ చేసిన పోరాటాల ఫలితమేనని ఉన్న హక్కులను కాపాడుకోలేని పరిస్థితి నేడు ఏర్పడ్డదని దానికి ముఖ్య కారణం మతం కులం ప్రాంతం అనే పేరుతో బూర్జువ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ లు కార్మిక వర్గాన్ని విడగొట్టడం వల్లనేనని,ఇప్పటికైనా కార్మికులు నిజం తెలుసుకొని ఐక్యమైతే ఉన్న కార్మికుల హక్కులను కాపాడుకొని మరిన్ని సంక్షేమ ఫలాలను పొందవచ్చని కాబట్టి ఏఐటీయూసీ మరియు సిపిఐ చేసే కార్మిక పోరాటాలలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం చేయాలని అసెంబ్లీలో ఉన్నటువంటి 117 మంది ఎమ్మెల్యేలలో ఒకే ఒక్కడు అయినటువంటి కూనంనేని సాంబశివరావు గారు సిపిఐ ఎమ్మెల్యేగా ఉండి ప్రతి సమావేశంలో కార్మికుల హక్కుల గురించి మాట్లాడుతున్నాడని ఇతర పార్టీల ఏ శాసనసభ్యుడైనా మాట్లాడుతున్నాడో లేదో గమనించాలని దాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి రానున్న రోజుల్లో సిపిఐ సభ్యులను శాసనసభ్యులుగా ఎన్నుకుంటే మరిన్ని హక్కులను పొందవచ్చని కాబట్టి మే డే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మనమందరం కలిసి ప్రజల్లో చైతన్యాన్ని నింపి వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఘనమైన సంఖ్యలో అసెంబ్లీకి పంపించాలని కోరారు.

లిఈ కార్యక్రమాలకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, సిపిఐ సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, దుర్గయ్య, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ప్రవీణ్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి, మాజీ కౌన్సిలర్ నరసయ్య, ఏఐటీయూసీ,సిపిఐ నాయకులు సాయిలు యూసుఫ్ కే వెంకటేష్ చంద్రయ్య బాల్రాజ్ ఏం సహదేవరెడ్డి సి వెంకటేష్ రాములు కృష్ణ శ్రీ నర్సయ్య స్వామి యాదగిరి ఇమామ్ విజయ్ యాకూబ్ యాదయ్య కుమార్ రాజు చందర్ సామిల్ రవి రాములు ఆశయ్య సుంకిరెడ్డి మహేష్ బోనాల కనకయ్య భీమేష్ శ్రీనివాస్ డానియల్ ఖయ్యూం రాజేష్ కమలమ్మ జంబు కార్తీక్ స్వామి బిక్షపతి మల్లేష్ తోపాటు ప్రజానాట్యమండలి అధ్యక్షులు భాస్కరాచారి కృష్ణ పాల్గొని విప్లవ గేయాలను ఆలపించడం జరిగింది.

ఈ కార్యక్రమాలలో వందలాది మంది పాల్గొనడం జరిగింది.

# సమారిటన్ స్కూల్ మధురానగర్, సైనిక్‌పురి 2025 ఐసీఎస్ఈ ఫలితాల్లో అద్భుత విజయాలు

**హైదరాబాద్, మే 1, 2025 :(నవభూమి ప్రతినిధి)** ఐసీఎస్ఈ, న్యూఢిల్లీకి అనుబంధితమైన (065) సమారిటన్ స్కూల్ , మధురానగర్, సైనిక్‌పురి విద్యార్థులు 2025 ఐసీఎస్ఈ పదోతరగతి బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి విద్యా రంగంలో మరోసారి తమ ప్రతిభను చాటారు. విద్యార్థులు అగ్రస్థానాల్లో నిలిచి, గొప్ప మార్కులతో స్కూల్ కీర్తిని ప్రపంచానికి చాటారు.

2025 సంవత్సరానికి స్కూల్ టాపర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

1వ ర్యాంక్: కప్పారి హన్సిక %–% 894/1000 (యూనిక్ ఐడి: 8597987, ఇన్డెక్స్ నెం: 1255349/010)

2వ ర్యాంక్: కొమ్మల్ల రిత్విక్ %–% 849/1000 (యూనిక్ ఐడి: 8597356, ఇన్డెక్స్ నెం: 1255349/003)

3వ ర్యాంక్: కె దళి డాల్ఫిన్ రాణి %–% 824/1000 (యూనిక్ ఐడి: 8598777, ఇన్డెక్స్ నెం: 1255349/014)

4వ ర్యాంక్: పాకలపాటి నివేదిత వర్మ %–% 811/1000 (యూనిక్ ఐడి: 8599693, ఇన్డెక్స్ నెం: 1255349/019)

5వ ర్యాంక్: కటికల విశ్వనాథ్ %–% 791/1000 (యూనిక్ ఐడి: 8600161, ఇన్డెక్స్ నెం: 1255349/022)

6వ ర్యాంక్: పెదవెంకటప్పగారి గణేష్ %–% 777/1000 (యూనిక్ ఐడి: 8597906, ఇన్డెక్స్ నెం: 1255349/008)

7వ ర్యాంక్: కేతరాజు వాగ్మి %–% 762/1000 (యూనిక్ ఐడి: 8597931, ఇన్డెక్స్ నెం: 1255349/009)

8వ ర్యాంక్: సడుపల్లి తేజశ్రీ %–% 757/1000 (యూనిక్ ఐడి: 8601351, ఇన్డెక్స్ నెం: 1255349/027)

9వ ర్యాంక్: ఎన్.బి.డి. దీపక్ – 747/1000 (యూనిక్ ఐడి: 8597481, ఇన్డెక్స్ నెం: 1255349/005)

విద్యార్థుల కృషి, పట్టుదల మరియు నిబద్ధతకు పర్యావరణంగా స్కూల్ యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఆశీర్వాదాలు అందజేసింది. చైర్మన్ శ్రీ లక్ష్మా రెడ్డి గారు, వైస్ చైర్మన్ డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు, మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి రాజేశ్వరి గారు విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ లక్ష్మా రెడ్డి గారు అన్నారు:

"ఈ ఫలితాలు సమారిటన్ స్కూల్ లో అమలయ్యే ఉన్నత విద్యా ప్రమాణాలు మరియు విలువల ప్రతిబింబం. మా విద్యార్థులు, అధ్యాపకులు మరియు తల్లిదండ్రుల కృషిని అభినందిస్తున్నాను."

వైస్ చైర్మన్ డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు అన్నారు:

"విజయం అనేది స్థిరమైన కృషి, పట్టుదల మరియు స్పష్టమైన దృష్టికోణం ఫలితం. మా విద్యార్థులు శ్రద్ధతో, శాంతంగా విజయం సాధించినందుకు గర్వంగా ఉంది."

ప్రిన్సిపాల్ శ్రీమతి రాజేశ్వరి గారు మాట్లాడుతూ,

"విద్యార్థులు మా పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చినట్లు కాకుండా భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచారు. ప్రతి విద్యార్థిలో సమగ్ర ఉత్తమతను పెంపొందించడమే మా లక్ష్యం."

సమారిటన్ స్కూల్ విద్యా, నైతిక విలువల కలయికతో మెరిసే విద్యా స్థాపనగా ఎదుగుతూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులుగా నిలుస్తోంది. విజేతలందరికీ పాఠశాల తరఫున శుభాకాంక్షలు తెలుపుతూ, వారి భవిష్యత్తు విజయం కాంక్షిస్తున్నాము

## శ్రమ శక్తి అవార్డు అందుకున్న గోనె రామారావు



**బూర్గంపాడు మే 1 నవభూమి:** బూర్గంపాడు మేడే శుభ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శ్రమశక్తి అవార్డులను ప్రధానం చేసింది. అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసి పేపర్ పరిశ్రమ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు గోనె రామారావుకి రాష్ట్ర కార్మిక శాఖలేబర్‌బీ డైరెక్టర్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్, ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ కమిషనర్ శ్రీ డానా కిషోర్, ఐఏఎస్ చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం నాకు సంతోషంగా ఉందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో తాను ముందు ఉంటానని, నా సేవలను కార్మికులే అంకితం చేస్తానని వివరించారు. నన్ను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక ప్రసాద్. సలహా మండలి సభ్యులు ఐ ఎన్ టీ యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, సీనియర్. కార్మిక నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, గొనె దారుగా కార్మిక నాయకులు షేక్ అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు





**గార్ల, నవభూమి,మే 1:** ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను గురువారం గార్ల లో వివిధ రంగాలకు చెందిన కార్మికులు ఘనంగా నిర్వహించారు. సిపిఎం, సిఐటియు, సిపిఎం పార్టీ అనుబంధ కార్మిక సంఘాల బాధ్యులు పతాకావిష్కరణ చేసి మృత వీరులకు నివాళులు అర్పించారు. కాగా సిపిఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గిరిప్రసాద్ భవనం, నెహ్రూ సెంటర్ లో, న్యూ డెమోక్రసి పార్టీ కార్యాలయంలో అఖిల భారత రైతు కూలీ సంఘం, న్యూ డెమోక్రసి, పార్టీల అనుభంద సంఘాల పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలు, అనుభంద సంఘాల బాధ్యులు మాట్లాడుతూ పాలక విధానాల వల్ల కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, సమస్యల పరిష్కారానికి సంఘటితం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు జడ, సత్యనారాయణ,సిపిఎం, సిపిఐ, న్యూ డెమోక్రసి మండల కార్యదర్శులు అలవాల సత్యవతి, జంపాల వెంకన్న, జి. సక్రు,ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్, ఈశ్వర లింగం, సుందర్ కుమార్, వెంకటేశ్వర్లు, నాగమణి, పోతుల నరసింహారావు, అలవాల రామకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ఫలితాలు లోటస్ ల్యాప్‌కు గర్వకారణం

**హైదరాబాద్, మే 1, 2025 :(నవభూమి ప్రతినిధి)** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ ,బోడుప్పల్ బ్రాంచ్‌ల లో పదవ తరగతి విద్యార్థులు సాధించిన అద్భుత ఫలితాలు పట్ల మేము ఎంతో ఆనందంగా గర్వపడుతున్నాము. వారి కఠిన పరిశ్రమ, పట్టుదల, మరియు అకాడమిక్ నిబద్ధత ఫలితంగా ఈ గొప్ప విజయం సాధ్యమైంది.

90% పైగా సాధించిన విద్యార్థులు – 7 మంది:

1. మాస్టర్ జి. అవినాష్ – 584మార్కులతో (96%)
2. మాస్టర్ జి. అక్షిత్ – 567 మార్కులతో (95%)
3. మాస్టర్ పి. ప్రణీత్ రెడ్డి – 561 మార్కులతో (94%)
4. మాస్టర్ ఎ. నిహాల్ వర్మ – 557 మార్కులతో (93%)
5. కుమారి ఆర్. బిందు ప్రియ – 555 మార్కులతో (93%)
6. కుమారి బి. హన్సిక – 549 మార్కులతో (92%)
7. కుమారి సాయి వినేశా – 545 మార్కులతో (91%)

80% పైగా సాధించినవారు – 23 మంది

70% పైగా – 6 మంది

60% పైగా – 5 మంది

ఈ అద్భుత విజయంతో లోటస్ ల్యాప్ పాఠశాలల్లో విద్యా ప్రగతికి నూతన మైలురాయి నెలకొల్పబడింది.

ఈ గొప్ప ఘనత సాధించడంలో మాకు మార్గదర్శకులుగా నిలిచిన మా పాఠశాలల అధినేత, విజన్‌రీ నేత, విద్యా రత్న డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి, మా డైరెక్టర్ శ్రీమతి కోమటిరెడ్డి మంజుల రాణికి, విద్యార్థులకు నిరంతరం ప్రోత్సాహం అందించిన శిక్షణదారులకు, శ్రమించిన విద్యార్థులకు, వారికి మద్దతుగా నిలిచిన తల్లిదండ్రులకు మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

మీ అందరి సహకారంతోనే ఈ విజయం సాధ్యమైంది. భవిష్యత్తులో మరిన్ని విద్యా విజయాలను అందుకోవాలనే ఆశయంతో ముందుకు సాగుదామని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.













## మున్సిపల్ చైన్‌మెన్ ఇష్టారాజ్యం

- ఐదు గజాల స్థలంలో కూల్చివేతలు
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు



**కంటోన్మెంట్, నవ భూమి ప్రతినిధి, మే 1:** అధికారుల ఇష్టారాజ్యంతో పేదల ఇబ్బంది పడుతున్నారు బడా బాబులు కోట్ల రూపాయలతో అక్రమ నిర్మాలు చేపడుతుంటే చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు బస్తీలలో ఇంటి ముందున్న చిన్నపాటి ఐదు గజాల స్థలంలో కూడా కూల్చివేసి దానితో చాటుకున్నారు . వివరాల్లోకి వెళితే సికింద్రాబాద్ లోని గాస్మండి ఆదయ నగర్ లో సామాజిక కార్యకర్త గిరి శంకర్ నివాసముంటున్న ఇంటి వద్ద వెనుక భాగంలో నివాసముంటున్న రాణి సాధారణ పనుల కోసం వాడుకోవడానికి ఐదు గజాల స్థలంలో నిర్మాణాలు చేపడుతుంటే మున్సిపల్ చైన్ మెన్ స ప్రదించకుండానే కూల్చి వేశారు . ఇదే అంశమై సంబంధిత మున్సిపల్ అధికారులను సంప్రదించి సంబంధిత చైన్ మెన్ పై చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేసిన పాటించుకోవట్లేదు. మరోవైపు గాస్మండి ఆదయ నగర్ రాష్ట్రపతి రోడ్ లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న , నూతనంగా సెల్లార్ నిర్మిస్తున్న పట్టించుకోని అధికారులు బస్తీలోని చిన్న పాటి స్థలానికి కూల్చివేయడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు . మున్సిపల్ అధికారుల పేరిట లంచాలు వసూలు చేస్తున్నారని వారిపై ఆరోపణలు ఉన్నాయి .





ఇదే అంశం పైన జిహెచ్‌ఎంసి హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ మరియు విజిలెన్స్ అధికారులకు, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కు డిసిపి టౌన్ ప్లానింగ్ సామాజిక కార్యకర్త ఎల్ గిరిజ శంకర్ ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు అక్రమంగా కూల్చివేసిన చైన్ మెన్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## ఏఐటియుసి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం

**బూర్గంపాడు మే 1 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలో గల సారపాక లో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) ను ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఐటిసి పి ఎస్ పి డి గేటు ఎదురుగా ఉన్నటువంటి స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం సారపాక ప్రధాన కూడలి వద్ద, ఏఐటీయూసీ కపర్తి భవన్ అదేవిధంగా మరికొన్ని పరిసర ప్రాంతాలలో రక్తం చిందించిన అమరవీరులను గుర్తు చేసుకుంటూ ఎర్రజెండాను ఎగురవేశారు. మే డే రోజున నిర్వహించిన కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు సింగమనేని ప్రసాద్ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికవర్గ డిమాండ్లకు మద్దతుగా గొప్ప అంతర్జాతీయ ప్రదర్శన కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 1886 మే 1న ప్రారంభమై మే 4న మార్కెట్ వ్యవహారంలో ముగిసిన యునైటెడ్ స్టేట్స్‌లో జరిగిన సార్వత్రిక సమ్మెను స్మరించుకోవడానికి అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ ఈ తేదీని ఎంచుకుంది అని ఆయన తెలియజేశారు. సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని చట్టబద్ధంగా స్థాపించడానికి, శ్రామికవర్గం యొక్క డిమాండ్ల కోసం, సార్వత్రిక శాంతి కోసం మే మొదటి తేదీన అన్ని సోషల్ డెమోక్రటిక్ పార్టీ సంస్థలు, అన్ని దేశాల ట్రేడ్ యూనియన్లు శక్తివంతంగా ఇచ్చే ప్రదర్శనే మే డే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసిఐటిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్, ప్రధాన కార్యదర్శి సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారులు తన్నేరువెంకటేశ్వర్లు, స్వామి గౌడ్, పారుపల్లి శ్రీనివాస్, సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ అధ్యక్షుడు పేరాల శ్రీనివాస్,శివ, తదితరులు పాల్గొన్నారు